తొలి పూజకు సిద్ధం



మాడుగులలో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా అందజేస్తున్న దృశ్యం

- మార్కెట్లకు చవితి శోభ
- గ్రామాల్లో మండపాలు ముస్తాబు
- మట్టి విగ్రహాలను పూజిద్దాం

తొలి పూజలందుకునే దేవాదిదేవుడు.. విఘ్నాలను పారదోలే గణనాథుడిని కొలిచేందుకు భక్తులు సన్నద్ధమయ్యారు. తొలి పండగ వినాయక చవితిని ఘనంగా జరుపుకునేందుకు భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు. చలువ పందిళ్లు, భారీ సెట్టింగ్‌లతో మండపాలను ముస్తాబు చేశారు. నిర్వాహకులు గణనాథుల ప్రతిమలను కొనుగోలు చేసి మండపాలకు తరలించారు. గణనాథులు, పూజ సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్లో సందడి నెలకొంది. ఉత్సవ కమిటీలు, భక్తుల కోలాహలం మధ్య వినాయకులు కొలువు దీరనున్నారు. – నర్సీపట్నం/బుచ్చెయ్యపేట/రోలుగుంట/కె.కోటపాడు,గొలుగొండ/మాడుగుల/మాడుగుల రూరల్/దేవరాపల్లి:

మాకవరపాలెం: పర్యావరణ పరిరక్షణకు అందరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని వైఎస్సార్‌సీపీ యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరు నాయుడు కోరారు. కొండలఅగ్రహారంలో శారదాంబ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పార్టీ నేతలు పెట్ల భద్రాచలం, మూకల బాలకృష్ణ, రాచపల్లి, లచ్చన్నపాలెం మాజీ సర్పంచ్‌లు దొరబాబు, వెంకునాయుడు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు

వినాయక చవితి నేపథ్యంలో శుక్రవారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, హెచ్‌ఎం రాము, ఉపాధ్యాయులు తెలిపారు.

3 వేల మట్టి విగ్రహాలు పంపిణీ

మాడుగుల: భారత నిర్మాణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఏటా మాదిరిగానే మూడు వేలు మట్టి విగ్రహాలు ఉచితంగా అందజేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఎస్‌ఐ జి. నారాయణరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, పెరుమళ్ల వెంకటరావు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో శుక్రవారం మట్టి విగ్రహాన్ని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు ఆర్థిక సాయంతో పంపిణీ చేశారు. ఎం. కోడూరు, విశాఖ నగరంలోని గోపాలపట్నంలో 200 మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. వైఎస్సార్ యువజన విభాగం మండలాధ్యక్షుడు కలిమి గోపాల్, వార్డు సభ్యులు పోతిన జగదీష్, చింతా వెంకట నారాయణమూర్తి, పడాల అప్పలనర్సయ్య పాల్గొన్నారు.

రోలుగుంట: మట్టి విగ్రహాలను పూజించాలని కోరుతూ విద్యార్థులు శుక్రవారం జె.నాయుడుపాలెంలో ర్యాలీ చేశారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో తయారు చేసిన 300 చిట్టి గణపతి ప్రతిమలను స్థానికులకు పంపిణీ చేశారు.



ఎం. కోడూరులో మట్టి విగ్రహం అందజేస్తున్న సర్పంచ్ సంజీవిరావు

నర్సీపట్నం: శ్రీవిద్యాంజలి హైస్కూల్‌లో విద్యార్థులకు 1200 మట్టి విగ్రహాలను కరస్పాండెంట్ యక్కల శాంతి, చైర్మన్ యక్కల అక్షజ్ కృష్ణ శుక్రవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో హెచ్‌వి.జయరాం, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. గ్రీన్ క్లబ్‌గా ఏర్పడిన పీఆర్టీయూ నాయకులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. క్లబ్ వ్యవస్థాపకుడు డి.గోపినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

చోడవరం రూరల్: ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పదేళ్లుగా మట్టి గణపతి బొమ్మలను అందజేస్తున్నట్టు జిల్లా కార్యదర్శి దేముడుబాబు, చోడవరం శాఖ అధ్యక్షుడు గొల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.మల్లేశ్వరరావు తెలిపారు. బుచ్చియ్యపేట శాఖ అధ్యక్షుడు శేషు, చీడికాడ ప్రధాన కార్యదర్శి పి.వరాహమూర్తి పాల్గొన్నారు.



నర్సీపట్నం: పూజాపత్రి కొనుగోలు చేస్తున్న జనాలు



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న నాయుడు, తదితరులు



మట్టి విగ్రహాలతో తూటిపాల విద్యార్థులు



కె.కోటపాడులో అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు



దేవరాపల్లి మొండివీధిలో ముస్తాబైన వినాయక మండపం



దేవరాపల్లి సినిమా థియేటర్ వద్ద ముస్తాబైన వినాయక మండపం



నర్సీపట్నం: విద్యార్థులకు మట్టి విగ్రహాలను అందజేస్తున్న కరస్పాండెంట్ శాంతి



రోలుగుంట: విక్రయాలకు సిద్ధం చేసిన మట్టి విగ్రహాలు



రోలుగుంట: ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, హెచ్‌ఎం రమేష్



మట్టి విగ్రహాలను అందజేస్తున్న నర్సీపట్నం ఆర్డీవో జయరాం



చోడవరంలో మట్టి ప్రతిమలు అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

నేడు మాజీ ఎమ్మెల్యే పర్యటన

నాతవరం: వైఎస్సార్‌సీపీ నాయకుడు, దివంగత అంకంరెడ్డి జమీలు ద్వితీయ వర్ధంతి కార్యక్రమానికి శనివారం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరు కానున్నారని పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు తెలిపారు. నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు ఆధ్వర్యంలో నాతవరంలో జమీలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలతోపాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

కె.జె.పురంలో పారిశుధ్య పనులు



బ్లీచింగ్ చల్లిస్తున్న సర్పంచ్ జామి రమణబాబు

మాడుగుల రూరల్: కె.జె.పురం మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టారు. 15 రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు ఇక్కడ అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో చెత్తా చెదారాలు తొలగించారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ చల్లించారు. పంచాయతీ కార్యదర్శి పెంకి శివ, గుమస్తా సాహూల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులను సర్పంచ్ జామి రమణబాబు పర్యవేక్షించారు.

డొంకాడకు రోడ్డు ఏర్పాటు చేయాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న గిరిజనులు, సీపీఎం నేతలు

గొలుగొండ: కొత్త ఎల్లవరం నుంచి డొంకాడ గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే అధికారులు, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజనులు ఆందోళన చేపట్టారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక నాలుగు కిలోమీటర్లు దూరం అడవి మార్గంలో నుంచి వచ్చి ప్రధాన రోడ్డుకు చేరుకుంటున్నామని వాపోయారు. ఇక్కడ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా, తమ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు అప్పారావు, సత్తిబాబు, పాండురాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్

దేవరాపల్లి: ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో కె.చంద్రశేఖర్ అన్నారు. సర్పంచ్ గూడెపు రాము అధ్యక్షతన గరిశింగిలో ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గరిశింగిలో కొండపై నివాసముంటున్న ఎనిమిది కుటుంబాల్లో 32 మంది ఉన్నారు. తాగునీరు, విద్యుత్, హౌసింగ్, రహదారి కల్పించాలని వారు కోరారు. ఆధార్, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని విన్నవించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జామి అప్పారావు, ఎలక్ట్రికల్ ఏఈ కె. శంకరరావు, హౌసింగ్ ఏఈ భవ్యతేజ, పంచాయతీ కార్యదర్శి పి. యశోద పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

నర్సీపట్నం: రిషి విద్యా సంస్థలు ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ కోన సతీష్ మాట్లాడుతూ ప్రణాళికయుతంగా చదవితే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. రాబోయే తరాల వారికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. తమ విద్యా సంస్థల్లో చదువుకుని ఎంతో మంది విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో టౌన్ టాపర్స్ కె.దుర్గా గాయిత్రి(ఎంపీసీ), వి.ప్రణతి(బైపీసీ), రెడ్డి సత్యనారాయణ(సీఈసీ)లకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రశాంతంగా చవితి జరుపుకోవాలి

దేవరాపల్లి/మాడుగుల రూరల్: గ్రామాల్లో వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐలు టి. మల్లేశ్వరరావు, జి. నారాయణరావు తెలిపారు. ఉత్సవాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన సమయంలో మాత్రమే సౌండ్ బాక్స్ వినియోగించాలన్నారు. రికార్డింగ్ డ్యాన్స్‌లు, ఇతర అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హెచ్‌ఐవీపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గణేష్

రోలుగుంట: ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో శుక్రవారం రత్నంపేట, బీబీపట్నం పాఠశాలల్లో హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్‌ఐవీ, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి ఈ సందర్భంగా లింకు వర్కర్స్ స్కీం కౌన్సిలర్ మలసాల గణేష్ వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అప్పారావు, ఏఎన్‌ఎం యశోద, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఐసీడీఎస్ చిహ్నాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్



సింగరాజుపేటలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ్య



ఎం. కోటపాడులో మాట్లాడుతున్న సర్పంచ్ శేషఫణి

దేవరాపల్లి: పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఎంపీడీవో కె. చంద్రశేఖర్ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం గరిశింగిలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పాల ప్యాకెట్లు, కోడిగుడ్లు, కంది పప్పు తదితర సామగ్రితో స్థానిక కార్యకర్తలు రూపొందించిన ఐసీడీఎస్ చిహ్నం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సర్పంచ్ గూడెపు రాము, ఐసీడీఎస్ కె.కోటపాడు ప్రాజెక్టు సీడీపీవో వి. మంగతయారు, సూపర్‌వైజర్ ఎం. రాములమ్మ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జామి అప్పారావు, పంచాయతీ సెక్రటరీ పి. యశోద, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుగుంట: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎం.కె.పట్నం శివారు సింగరాజుపేటలో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై ఐసీడీఎస్ బుచ్చింపేట సెక్టార్ సూపర్‌వైజర్ రమ్య అవగాహన కల్పించారు. మసాలా ఆహారాలు తీసుకోవద్దని, ఆకుకూరలు, కాయగూరల్లోనే అధికంగా పోషకాలు లభిస్తాయని వివరించారు. లోకాస్ట్, నోకాస్ట్‌తో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాళ్లను తిలకించారు. అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, శరమండ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఎం. కోటపాడులో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై సర్పంచ్ శానాపతి శేషఫణి అవగాహన కల్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఉప సర్పంచ్ శానాపతి గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు. వంటర్లపాలెం, అవురువాడ, డి. సురవరం, ఎ. వీరనారాయణం, కింతలి, పి. గదబవీధి గ్రామాల్లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు.

అప్రమత్తతతోనే సీజనల్ వ్యాధులు అదుపు

ఏరియా ఆస్పత్రి సూపరిండెంటెంట్ నీలవేణిదేవి



నర్సీపట్నం: సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏరియా ఆస్పత్రి సూపరిండెంటెంట్ ఎం.నీలవేణిదేవి పేర్కొన్నారు. దోమల ప్రభావం ఉన్నచోట యాంటి లార్వా మందు పిచికారీ చేయాలన్నారు. ఇళ్ల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ సోకే అవకాశం ఉందని, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆస్పత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. దోమకాటు నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యాధికారి అనూష

నర్సీపట్నం: వేములపూడి పీహెచ్‌సీ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి అనూష 350 మంది విద్యార్థులకు రక్త, తదితర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వైరల్ జ్వరాలు ఎక్కువగా వస్తున్నందున వేడి నీటి తాగాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కోటవురట్ల, నాతవరం వైద్యాధికారులు అనీషా, ప్రసన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.

ఘనంగా వాసవీ క్లబ్ వారోత్సవాలు

చోడవరం రూరల్: వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కె.సి.గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం విలేకరులను సత్కరించారు. వాసవీ క్లబ్, వాసవీ యూత్, వాసవీ వనిత, వాసవీ కపుల్స్ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేష అధ్యక్షతన జరిగింది. క్లబ్ అధ్యక్షుడు చీమకుర్తి ప్రభాకర్, శేషు, కార్యదర్శి కలగర్ల అప్పల నర్సింహమూర్తి, శ్రీనాథ్ వెంకట మాధవ్, ఆర్.సి.సతీష్, వాసవీ వనిత అధ్యక్ష, కార్యదర్శులు ఉషశ్రీ, జానకి, కోశాధికారి తులసి, విఠల్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం సందర్శన

కశింకోట: మండలంలోని ఉగ్గినపాలెం సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష సందర్శించారు. కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చడానికి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి కూర్మారావుకు ఆమె సూచించారు. కేంద్రం నిర్వహణపై పలు సూచనలు చేశారు. డీపీఆర్‌సీ సమన్వయకర్త నాగమణి, ఈవోఆర్డీ ఎం.సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.